ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఫిబ్రవరి 13, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- I నంబరు -- 2

శక సంవత్సరము - 1929, మాఘం - 24

## WEDNESDAY, THE 13th FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- I No. - 2**

**24 - Magh, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## (పదమూడవ సమావేశము : రెండవ రోజు)
## బుధవారము, ఫిబ్రవరి **13, 2008**
## సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానములను గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

5. ప్రకటనలు

1. ప్యానల్ ఆఫ్ ఛైర్మన్ గురించి.

2. గవర్నర్‌గారి ప్రసంగంలోని పేజ్ నెం.5, పంక్తి నెం.17లో గల సవరణ గురించి.

3. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి.

6. సభా కార్యక్రమము

------------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

మిష్టర్ స్పీకర్ః సభ్యులందరికీ నమస్కారం .

Adjournment Motions have been received today. The first Adjournment Motion given notice of by Sri E. Dayakar Rao garu and others regarding the measures taken by the Government due to heavy loss sustained in many districts on account of untimely rains for the last four days is disallowed.

The second Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding the need to adopt a resolution for separate Telangana is disallowed.

The third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the measures taken in payment of compensation to the ryots who lost their commercial crops due to untimely heavy rains in the State is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding measures taken in payment of compensation to the ryots who lost their crops due to untimely heavy rains in the State is disallowed.

The fifth and last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding construction of reservoirs at the villages of Amberipet and Kalikota from the Yellampally, Sripada Rao Project for providing irrigation to all the villages in Metpally Constituency is disallowed.

(టి.ఆర్.ఎస్ శాసనసభ్యులు "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం శాసనసభ తీర్మానం చెయ్యాలి, ఆశతో ఆత్మనమ్ముకోవద్దు తెలంగాణా ద్రోహులు కావద్దు ' అని ప్లకార్డ్స్ ప్రదర్శించారు.)

('పంట నష్ట పరిహారం చెల్లించాలి', మరియు 'అకాల వర్షాలవల్ల జరిగిన పంట నష్ట పరిహారం పై చర్చ జరగాలి' అని తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు ప్లకార్డ్స్ ప్రదర్శించారు.)

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులకు తెలియజేయడమేమిటంటే ఈ రోజు మొదటిరోజు, ధన్యవాదాల తీర్మానంపై మాట్లాడే అవకాశం అన్ని పార్టీలకు వస్తుంది కాబట్టి ఆ సమయాన్ని మీరు సంపూర్ణంగా ఉపయోగించుకుంటే బాగుంటుంది.

(అంతరాయం)

Immediately after Question Hour .......మూడు డిఫరెంట్ అడ్జెన్మెంట్ మోషన్స్ వచ్చాయి . దయచేసి మాట వినండి .My suggestion to the House is that I have received three different Adjournment Motions. ఒకటేమో పంట నష్టం పైన, రెండవది టి.ఆర్.ఎస్ వాళ్ల తీర్మానం పైన, మూడవది కొమిరెడ్డి రాములు గారిది, వారి నియోజక వర్గం పైన. My appeal is that the Governor's Address has got tremendous scope for discussion. That is the best opportunity a Member can get.

(INTERRUPTIONS)

I have received a letter from the Revenue Minister. వారు ఏఏ ప్రాంతాలు ఎఫెక్ట్ అయ్యాయో ఆయా ప్రాంతాలను పర్యటిస్తున్నామని చెప్పారు. ఇప్పుడే నాకు వారి లెటర్ వచ్చింది. He wanted my permission to become absent. So, let us wait for him to come back. Definitely, we can consider in what form it can be taken up. రెవెన్యూ మినిష్టర్ ఎక్కడెక్కడ ఎంతెంత నష్టం వచ్చిందోనని అసెస్ చెయ్యడానికే వెళ్లారు . వారు వచ్చినతరువాత తప్పకుండా దాని మీద మాట్లాడదాం .

(INTERRUPTIONS)

Definitely in consultation with him we can take up. He sought my permission. Let him come back. What is the course and scope to debate on the issue in the House? I will definitely take his consent and your views.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, పంట నష్టం పై ప్రభుత్వంచే స్టేట్‌మెంట్ ఇప్పించండి సార్.

MR. SPEAKER: Statement can be made only by the CM.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి)ః గవర్నమెంటు స్పందించే సరికి రైతులందరూ నష్ట పోతున్నారు.

డా. జి. విజయరామారావు (ఘనాపూర్)ః అధ్యక్షా, వాళ్ల సమస్య నిన్న మొన్నటిది సార్.

MR. SPEAKER: I have made a suggestion. Revenue Minister has taken my permission and gone to visit those affected areas. ఈ సమస్యపై రెండో అభిప్రాయమే లేదు . తప్పకుండా డామేజి ఎంత అయినదో అసెస్ చెయ్యడానికే రెవెన్యూ మినిస్టర్‌గారు వెళ్లారు. Statement can be made only when the Minister is here. దయాకర్‌గారు, నరసింహయ్యగారు, వెంకటరెడ్డిగారు మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పైనే నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. మినిస్టరు గారు ఇక్కడ లేరు, పర్మిషన్ తీసుకుని వెళ్లారు, వారు వచ్చిన తరువాత మీతో మాట్లాడతాను. Just wait for it. మీరు ఒక్క నిముషం కూర్చోండి.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదన ప్రభుత్వం కూడా అర్థం చేసుకున్నది. కోస్తా ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. అప్పుడే అంచనాలు వెయ్యలేనంతగా నష్టం జరిగింది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి ః కోస్తా ప్రాంతాలలోనే కాదు తెలంగాణా ప్రాంతాలలో కూడా నష్టం వాటిల్లింది.

శ్రీ కె. రోశయ్యః నేను కోస్తా అని అనలేదు జనార్థన్ రెడ్డిగారు కోస్తా ప్రాంతమైనా, తెలంగాణా ప్రాంతమైనా ఏఏ ప్రాంతాలలో వర్షం పడిందో అక్కడ అని అన్నాను.

డా. ఎన్. జనార్దన్‌రెడ్డి ః మీరు అన్నారు.

శ్రీ కె. రోశయ్య ః ఎక్కడైతే వర్షాలు పడ్డాయో అక్కడ .... మీరు శాంతిస్తారా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సరే సరే ఇప్పుడు టెక్నికల్ ఆస్పెక్ట్స్ లో వద్దండీ సబ్జెక్ట్ పరంగా మాట్లాడుకుందాం .

శ్రీ కె. రోశయ్యః సభలో గౌరవప్రదంగా మాట్లాడుకుందాం. బయట మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడండి కానీ సభలో గౌరవప్రదంగా మాట్లాడండి. అధ్యక్షా, ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి ఒక వైపున వర్షం పడుతూ ఉన్నప్పటికీ కూడా మూడు రోజులుగా వర్షం పడుతున్న ప్రాంతాలలో పర్యటించడం కోసం తమ అనుమతి తీసుకుని మంత్రులు కూడా వెళ్లారు. అధికారులు ఇచ్చిన రిపోర్టులు వస్తాయి, మంత్రులు చూచి వచ్చిన తమ అనుభవాలు చెపుతారు. శాసనసభ్యులలో ఎవరైనా ఆసక్తి గలవారు ఉంటే తప్పనిసరిగా వారి

ప్రాంతాలలోకి వారు కూడా వెళ్లి వస్తారు. ఒక ప్రక్క శాసన సభ జరుగుతూ ఉన్నా కూడా దీని కంటే అది ప్రధానమని అందరికీ తెలుసు కాబట్టి వెళ్లారు. వారు వచ్చిన తరువాత ప్రభుత్వం చాతనయినంతమేరకు సహాయం చెయ్యడానికి మనకి నిబంధనలు ఉన్నాయి, వాటి పరంగా చర్చించుకొని అధికార స్థాయిలో సమీక్షించుకొని సహాయం చేస్తాము. అవసరమైతే ఈ సహాయంలో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఇతోధికంగా సహాయం చెయ్యమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతుంది. ప్రభుత్వం ఈ జరుగుతున్నటువంటి విషాదకర పరిణామాలను గమనిస్తోంది. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో అధిక వర్షాలు పడ్డాయి. రేపో ఎల్లుండో పంట చేతికి వస్తుంది, కడుపు నిండుతుంది అనుకునే సమయంలో పంట కొట్టుకుపోతూ ఉంది. పంటలు కొన్ని తొలి దశలో ఉన్నాయి, నానా భీభత్సకర పరిస్థితి ఉంది, ఇంకా వర్షం పడుతోంది ఇవాళ ఉదయం కూడా, రాష్ట్రంలో ఏఏ ప్రాంతాలలో వర్షం పడుతోందో ఆయా ప్రాంతాల ప్రజలందరూ కూడా కల్లోలితమైన పరిస్థితిలో ఉన్నారు.

శ్రీ చాడ వెంకటరెడ్డి: సుబ్బారావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. అదే విధంగా నష్టపోయిన రైతులందరి పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

MR. SPEAKER: Now, I have a suggestion. Revenue Minister and other Ministers are touring the affected areas. After their return we will have a meeting and sort out the matter at the earliest. Tomorrow - you see. Ramakrishnudu garu, Narasimhaiah garu, Venkat Reddy garu, now the issues are very clear. వారు చెప్పినదేమంటే మినిష్టర్స్ లేరు, వారు రాగానే వారితో మీటింగ్ పెట్టి మీతో కన్సల్ట్ చేసిన తరువాత we will take it up at the earliest. How best to bring the subject to the House can be consider after consultation.

(INTERRUPTIONS)

ఉ.8.40

(స్పీకర్ పోడియం వద్దకు టిఆర్ఎస్ శాసన సభ్యులు వచ్చారు)

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ప్రభుత్వానికి ఎన్నికల వాగ్దానం అమలు చేయాల్సిన బాధ్యత లేదా?

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు మీ అంశాన్ని చర్చించడానికి ఈ రోజు రేపు పూర్తిగా సమయం వుంది.

గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెల్పే తీర్మానం వున్నది. మీ భావాలు, మీ అభిప్రాయలు తెల్పడానికి ఇది ఒక మంచి అవకాశం మీకు.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. మీరు తెలంగాణా పేరు చెప్పడానికి భయపడుతున్నారని మీరు అనుకొని................. హరీశ్వరరావుగారు ఒక మాట, ఇప్పుడు వర్షాలు పడి జరుగుతున్న నష్టాలను గురించి నేను ప్రస్తావన చేశా, ఇది ఇవ్వాల్టికి ఇవ్వాళ అయ్యేటటువంటి విషయం కాదు కొంత కాలంగా జరుగుతుంది. ఇంకా చర్చ జరగవలసిన అవసరం వున్నది. గవర్నమెంటు నుంచి ఒకటి సబ్‌మిట్ చేస్తున్నాను. ఇది 2004 ఎన్నికల ముందు వచ్చినటువంటి ఆలోచన. గట్టిగా మాకు ప్రత్యేక తెలంగాణా కావాలని మిత్రులు కోరడం జరిగింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్‌లో ఉన్నటువంటి నాయకులు కలసి 3,4 సార్లు డిస్కస్ చేసుకొని ఒక అంగీకారానికి రావడం జరిగింది. ఏమని? సోనియాగాంధీగారి మధ్యవర్తిత్వానికి వదిలి పెడదామని అలాగే వదిలి పెట్టారు. ఒక మధ్యవర్తికి ఈ విషయం

పరిష్కారం చేయమని చెప్పిన తరువాత వారికి ఆలశ్యం అవుతుంటే, ఆలశ్యానికి........ కాని ఇలా శాసనసభలో మనం మాట్లాడుకుంటే సమస్యకు పరిష్కారం కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు మీకు యాంపుల్ టైమ్, మీరు ఈ అంశంపై మాట్లాడడానికి మీకు ఎలాట్ అయిన టైమ్‌ని పూర్తిగా మీరు ఉపయోగించుకోండి, మీ అభిప్రాయలు ఏమేమి ఉన్నాయో, గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై మీరు మాట్లాడుతారు, ఆ సమయం అంతా ఏ అంశాలు ప్రాధాన్యత అనుకుంటారో దానిపై మీరు మాట్లాడండి, ఇది మంచి అవకాశం మీకు, మీరు మాట్లాడడానికి స్కోప్ వుంది. You can raise whatever you would like during the course of discussion on the Motion of Thanks to Governor's Address. You gain nothing by stalling the House. కావున ( పోడియం వద్దకు వచ్చిన టిఆర్ఎస్ శాసన సభ్యులను ఉద్దేశించి) మీరు దయచేసి వెళ్లండి.

(అంతరాయం)

(ముఖ్యమంత్రిగారు తెలంగాణాకు వ్యతిరేకం అని పేపర్లు కోడై కూస్తున్నాయి అని శ్రీ నాయని నరసింహరెడ్డి అన్నారు, జై, జై తెలంగాణా అని టిఆర్ఎస్ శాసన సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేశారు)

ఎవరెవరికి ఏమేమి తీర్మానాలు కావాలనో అది గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మీరు మాట్లాడండి, పోయి కూర్చోండి. విజయరామారావుగారు, నా అపీల్ ఇది మొదటి రోజు-ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానం మనం మూవ్ చేస్తాము, దాంట్లో మీకు మాట్లాడడానికి స్కోప్ వుంది, మీరు మాట్లాడే సమయంలో ఏ ఏ అంశాలు మాట్లాడాలని అనుకున్నారో ఆ సమయాన్ని ఉపయోగించుకోండి, ఈ హౌస్‌ని స్టాల్ చేస్తే you can gain nothing. మీరు చెప్పదల్చుకుంది మీకు సమయం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి, ఆ అవకాశాన్న ఉపయోగించుకోండి. ఈ రోజు మొదటి రోజు, క్వొశ్చన్ అవర్ అయిపోగానే గవర్నర్‌గారి ప్రసంగంపై తీర్మానం టేకప్ చేస్తున్నాము. ఈ రోజు,రేపు సంపూర్ణంగా సమయం వుంది. మీకు చర్చ ద్వారా పరిష్కారానికి అంటే ఈ సభలో అవకాశం వుంటుంది. అల్లరితో పరిష్కారం మాత్రం కాదు.

(ఇంటరప్షన్స్)

నథింగ్ గో ఆన్ రికార్డు, మాట్లాడే సమయంలో మీరు చెప్పండి. ఇప్పుడు మీరు వినాలి, 3 అడ్జెర్న్‌మెంటు మోషన్సు వచ్చాయి. ప్రతి అడ్జెర్న్‌మెంటుని ఏ విధంగా చర్చించాలో స్కోప్ వుంది అని నేను చెప్పాను. అన్ని అయిపోయాయి ఏమి లేదు అంటే ఇక్కడకు రావాలి, అన్ని పెట్టుకొని మళ్లీ ఇక్కడికి రావడం ఎందుకు? Everything is going on record. Why do you waste your energy? మీరు చర్చించడానికి అవకాశం వుంది. మీ డిమాండ్స్ ఏమి ఉన్నాయో మీరు పెట్టండి, శాసన సభలో చర్చల ద్వారా పరిష్కారం అవుతుంది.

(అంతరాయం)

మీకో తీర్మానం కావాలి, వారికో తీర్మానం కావాలి, అన్ని తీర్మానాలు కావాలంటే, మీరు మాట్లాడేటప్పుడు మీ డిమాండ్స్ పెట్టండి. సభాపతిగా నా అపీల్ ఈ రోజే అఫిషియల్ బిజినెస్ స్టార్టు అయింది, యాంపుల్ స్కోప్ వున్నది, ఏ పద్దతిలో స్కోప్ వుంది అనేది నేను మీకు చూపించాను. మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(అంతరాయం)

వినాలి మీరు అల్లరి చేసుకుంటే ఏమి వినపడుతుంది? నేను చెప్పేది ఏమిటి? తీర్మానంపైన మీరు మాట్లాడేటప్పుడు చెప్పండి.నేను మీకు మాట్లాడడానికి స్కోప్ ఇస్తున్నాను, కాని ఈ విధంగా అల్లరి చేస్తే సభా సమయం పోతుంది, మీ సమయం పోతుంది. మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చించడానికి స్కోప్ వుందని నేను చెప్పాను మీకు, మాట్లాడడానికి అవకాశం వుంది. మీరు మాట్లాడండి, మీరు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారి రిప్లయి వుంటుంది. After that you are at liberty - మీరు నిరసన తెల్పుతారా, సంతృప్తి తెల్పుతారా I leave it to you.

ఉ. 8.50

(టి.ఆర్.ఎస్., సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దానికి ఒక పరిష్కారము చూపించండి.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.యస్., సభ్యుల నుంచి అంతరాయం)

మీరు మాట్లాడిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే సమాధానముతో మీకు సంతృప్తి లేకుంటే మీ అభిప్రాయాలు మీరు చెప్పండి. కాని మీరు మాట్లాడక ముందే ఇక్కడికి వస్తే ఎట్లా? మీరు చెప్పదలచుకుంది చెప్పండి. ఈ రోజు తీర్మానముపై మీరు మాట్లాడుతారు.

(డా. జి. విజయ రామారావుచే అంతరాయం)

విజయ రామారావు గారు మీరు అరగంట ఓపిక పడితే క్వశ్చన్ అవర్ అయిపోయిన తర్వాత గవర్నర్ గారి ప్రసంగము మీద ధన్యవాదములు తెలిపే తీర్మానము టేకప్ చేస్తాము. అది వచ్చినప్పుడు మీరే మాట్లాడుతారు.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.యస్., సభ్యుల నుంచి అంతరాయం)

I am requesting the members kindly, to cooperate with me. You have scope for discussion. It is very good opportunity. ఇది ఇప్పుడు మంచి అవకాశము. మీరు మాట్లాడానికి స్కోప్ వున్న తర్వాత మాట్లాడండి. మేము అల్లరి చేస్తామంటే, ఏమి చెప్పాలి నేను?

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.యస్., సభ్యుల నుంచి అంతరాయం)

ఇది ఒక మంచి అవకాశం మీకు. మీ భావాలు, మీ అభిప్రాయాలు, మీ ఆవేదన అన్ని తెలుపండి.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.యస్., సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అనే నినాదాలు చేసారు)

MR SPEAKER: The House is adjourned for 10 minutes.

(Then the house adjourned at 8.53 A.M.for 10 minutes for 10 minutes)

(విరామనంతరం, సభ తిరిగి ఉదయం 9 గం.34 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

(సభ ప్రారంభం కాగానే టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదలివ్వసాగారు)

(తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం శాసనసభ తీర్మానం చేయాలి అని వ్రాసి ఉన్న ప్లకార్డులను టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

MR.SPEAKER: In a final attempt to take up Question Hour, I request the Members to go back to their seats. Kindly go back to your seats.

Except the postponed questions (Q.Nos.1, 2, 7 and 10), the rest of the questions are deemed to have been answered (అనుబంధము -1)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము - 1)

I appeal to the Members please to go back to their seats.

MR. SPEAKER: All the papers listed in the agenda are deemed to have been laid/placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Medicare Service Persons and Medicate Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Ordunance,2007 (A.P. Ordinance No.16 of 2007), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India,

2. A copy of the Rajiv Gandhi University of Knowledge Technologies Ordinance, 2007 (A.P. Ordinance No.17 of 2007), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India,

3. A copy of the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance 2008 (A.P. Ordinance No.1 of 2008), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India and

4. A copy in each of the following Ordinances, as required under Clause 2(a) of Article 213 of the Constitution of India,

    1. The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Ordinance, 2007 (A.P. Ordinance No.15 of 2007),
    2. The Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.2 of 2008) and
    3. The Andhra Pradesh Municipal Corporations (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.3 of 2008).

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

A copy of the report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 11th February, 2008.

## ప్రకటనలు

## 1. ప్యానల్ ఆఫ్ ఛైర్మన్ గురించి.

MR. SPEAKER: 1) I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Thirteenth Session:

Sri R. Gurnath Reddy,
Sri Buragadda Veda Vyas,
Sri Nadendla Manohar,
Smt. V.Sunitha Laxma Reddy,
Sri D.Narendra Kunar and
Sri A.Govinda Naik

## 2. గవర్నర్‌గారి ప్రసంగంలోని పేజ్ నెం.5, పంక్తి నెం.17లో గల సవరణ గురించి.

2) I have one more announcement to make.

I have to acquaint the House that on 11th February, 2008, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House in which at page 5 at line 17 for the figures Rs.30,886.85 crore, please read as Rs.3086.85 crore, as conveyed by the Office of the Governor."

## 3. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి ఎమెండ్‌మెంట్స్ ఇచ్చు గడువు గురించి.

3) I have one more announcement.

I have to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature up to 2,00 p.m. on 14th February, 2008.

(అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తీర్మానం ప్రవేశపెట్టాలి అంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదలివ్వసాగారు)

(అంతరాయం)

I appeal to the Members to go back to their seats.

(అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలంటూ నినాదాల కొనసాగింపు)

(" త్యాగాల పరంపర మాది, ద్రోహాల పరంపర మీది " అని వ్రాసి ఉన్న ప్లకార్డులను టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించసాగారు)

విజయరామారావుగారు, ఇప్పుడు నేను ఇచ్చే అనౌన్స్‌మెంట్ ఏమిటి? What did I announce just now? If you have any amendments-- గవర్నర్ అడ్రస్ మీద మోషన్ ఆఫ్ థ్యాంక్స్ మూవ్ కావాలి. ఇప్పుడు సమయం స్టార్ట్ అయింది. ఇప్పుడు మీరు అడగదలచుకున్న డిమాండ్స్ చర్చించడానికి సమయం స్టార్ట్ అయింది. Now we will move the motion and will start the discussion. చర్చ ప్రారంభిస్తున్నాము. దయచేసి మీరు కూర్చోండి.

డా. జి. విజయరామారావు : మా డిమాండ్ ఉంది సార్....

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడండి. మీకు అవకాశం వచ్చినపుడు మీరేమి చెప్పదలచుకున్నారో అది చెప్పండి. We will be moving it.

DR. G.VIJAYA RAMA RAO: We have to make our demand.

మిస్టర్ స్పీకర్ : దయచేసి అర్థం చేసుకోవాలి. ఇప్పటికే గంట అయిదు నిమిషాలు పోయింది. క్వశ్చన్ అవర్ పోయింది. All the issues have been read out by me. Now the option is that I am asking them to move the motion. మోషన్ మూవ్ చేశాక, ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చ స్టార్ట్ కాబోతున్నది. చర్చలో మీరు నాల్గవ మెంబర్. Kindly use that opportunity.

(జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాలు మరియు అంతరాయం కొనసాగింపు)

ఈ పట్టుదల బాగుండదు. దయచేసి అర్థం చేసుకోండి. మీరు మాట్లాడే స్కోప్ ఉంది. ఈ హౌజ్‌లో మంచి అవకాశం చర్చే. Through a discussion, you achieve what you want to achieve. మీరు చర్చ ద్వారా ఏది సాధించదలిచారో అది సాధించండి. చర్చ జరగకపోతే, it is not possible to achieve it. ఇది మొదటి రోజు. మొదటి అవర్. We have already lost one hour and ten minutes.

(అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తీర్మానం పాస్ చేయాలంటూ నినాదాలు)

అవునండీ ! మోషన్ మూవ్ అవుతుంది. అందులో మాట్లాడండి.

డా. జి. విజయరామారావు : నాలుగు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వాగ్దాన భంగం జరుగుతోంది....

MR. SPEAKER: I have tried my best. విజయరామారావుగారూ, మీ అంశం చర్చకు రావాలంటే ఆ స్కోప్ ఇప్పుడు మీకు వచ్చింది. వేరే అంశాలేవీ ఇప్పుడు టేకప్ చేయలేదు కదా ! ప్రశ్నోత్తరాలు పోయాయి. మోషన్ ఆఫ్ థ్యాంక్స్ మూవ్ అవుతున్నది. గాదె వెంకటరెడ్డిగారు మూవ్ చేస్తారు. మీరు చెప్పదలచుకున్నది అప్పుడు చెప్పండి.

డా. జి.విజయరామారావు : నాలుగు సంవత్సరాల నుండి వాగ్దాన భంగం సార్ .......

MR. SPEAKER: What kind of environment you want me to create for you? I have given options for you.

(తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

It can't be like this. మీరు అర్థం చేసుకోవాలి. ఇది మొదటి రోజు. మీరు చర్చించండి. మీరేమి చెప్పదలచుకున్నా, గాదె వెంకటరెడ్డిగారు మోషన్ మూవ్ చేశాక చర్చ ప్రారంభమవుతుంది కాబట్టి అందులో చెప్పండి.

ఉ. 9 . 40

( ' అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం ప్రవేశపెట్టాలి ' ' తెలంగాణా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలి ' అని టిఆర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : అవకాశం ఉన్నా కూడా మాట్లాడకుండా మీరు .... ఇది ఒక మంచి అవకాశం, ఉపయోగించుకోండి . What can I do if you don't want the House to run?

డా . జి . విజయ రామారావు : నాలుగు సంవత్సరాలు భరించాము . ఇంకా ఎంతకాలం భరించాలి ? అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టాలి .

(" జై తెలంగాణా, జై జై తెలంగాణా " అని పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House adjourned for ten minutes, at 9.40 a.m.)

( సభ తిరిగి ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

## సభా కార్యక్రమము

*( ' జై తెలంగాణ, తెలంగాణాపై తీర్మానం ప్రవేశపెట్టాలి ' అని టిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు )*

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడతారు.

( తిరిగి అంతరాయం )

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెడుతున్నాను. Speaker sir, on behalf of Members of this House, I beg to move:

That an Address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this Thirteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 11-02-2008."

SRI D. SRIDHA BABU: Speaker sir, I second the motion.

MR. SPEAKER: Motion moved.

**( ' కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి ' అని పోడియం వద్ద నుంచి టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేసారు. )**

శ్రీ డి. శ్రీధర్‌బాబు: సర్, గవర్నర్‌గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టిన తరువాత మనం కొన్ని విషయాలు మాట్లాడుకోవాలి.

( డా. జి.విజయరామారావు చే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : విజయరామారావు గారూ, I appeal to all the Members to kindly go back to your seats. మీరు తీర్మానం కావాలని అన్నారు. మీరు తీర్మానం కావాలని డిమాండ్ చేయాలంటే, ముందు మీరు మాట్లాడాలి కదా ? మీరు హౌజ్‌ను జరగనిస్తే మీకు అవకాశం వస్తుంది. ఇదే పరిస్థితి వుంటే ఈ రోజు బిజినెస్ పోతుంది. నా ఫైనల్ అపీల్ ఏమిటంటే, మనం మోషన్ ఆఫ్ థాంక్స్ మీద వున్నాము.

( తిరిగి అంతరాయం )

అందరూ మాట్లాడే అవకాశం వుంది. మీరు మాట్లాడేటపుడు మీ డిమాండ్స్ ఏమిటో మీరు ప్రెజెంట్ చేయవచ్చు. మీ అభిప్రాయాలు మీరు చెప్పవచ్చు. ఈ ఆప్షన్‌ను మీరు అవైల్ చేసుకోండి.

( టిఆర్ఎస్ సభ్యులచే తిరిగి అంతరాయం )

ఈ హౌజ్‌లో ప్రతి ఒక్కరికీ అవకాశం వుంది, దానిని మీరు వినియోగించుకోండి. ఇంతకంటే ఎక్కువ నేను చేసేదేమీ లేదు.

( డా. జి.విజయరామారావు చే తిరిగి అంతరాయం )

తీర్మానం కావాలని మీరు ఒకరే అనడం లేదు. మీకు సమయం వచ్చినపుడు మీరు మీ డిమాండ్స్ మీద మాట్లాడవచ్చు. ఇది సాంప్రదాయం. ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మూవ్ చేసారు.

( తిరిగి అంతరాయం )

మీరు మాట్లాడే సమయంలో మీరు ఏమి మాట్లాడతారో, ఏమి డిమాండ్ చేస్తారో మీ ఇష్టం. The Floor would be yours. మీకు సంపూర్ణమైన అవకాశం వుంటుంది, దానిని ఉపయోగించుకోండి. ఈ పరిస్థితులలో మాత్రం the House cannot move forward. దయచేసి ఆలోచించండి. ఇది ఒక మంచి అవకాశం. Kindly avail the opportunity. తీర్మానం మూవ్ అయింది, తీర్మానం మీద చర్చించే స్కోప్ వుంది.

( టిఆర్ఎస్ సభ్యుల నుంచి తిరిగి తీవ్ర అంతరాయం )

ఈ సభలో ఎవరూ మాట్లాడవద్దు, ఏమీ మాట్లాడవద్దు అంటే బాగుండదు. మీ డిమాండ్ గురించి మాట్లాడండి, మీరు కన్విన్స్ చేయండి. గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడేటపుడు మీరు కోరిన అంశాలు ప్రసంగంలో ఎందుకు లేవో అడగండి.

( తిరిగి అంతరాయం )

ఇటువంటి అల్లర్లు చేసి, హౌజ్‌ను ఇదే విధంగా వుంచడం బాగోలేదు. మీకు ఏది కావాలో మీరు చెప్పారు. సుమారు గంటన్నర సేపు ఇదే మాటర్ మీద నడిచింది.

**(' తెలంగాణా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి ' అని పోడియం వద్ద నుంచి టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేసారు)**

మీరు కొంచం ఓపిక పట్టండి. మీకు సమయం వస్తుంది, మీరు అప్పుడు మాట్లాడవచ్చు. ఇప్పుడు గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం వుంది. దానిని వారు ప్రపోజ్ చేసారు, ఇప్పుడు సెకండ్ చేస్తారు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడిన తరువాత మీకు అవకాశం వస్తుంది. The entire Floor will be yours.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన స్నేహితులకు మనవి చేసేదేమిటంటే, గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడేటపుడు మీ వాదనను గట్టిగా వినిపించండి. అపుడు మీరు గట్టిగా మాట్లాడవచ్చు. కాని అసలు తీర్మానాన్ని ప్రవేశపెట్టనివ్వకుండానే ఈ విషయం మీద ఇట్లా మాట్లాడుతూ వుంటే మీ సమస్యకు పరిష్కారం లభ్యం కాదు, మనం సభను సజావుగా నడిపించుకోవడానికి వీలు కాదు.

( పోడియం వద్ద శ్రీ టి. హరీష్‌రావుచే అంతరాయం )

మీరు ఇప్పుడు చెప్పిన మాట మీకు అవకాశం ఇచ్చినపుడు గట్టిగా చెప్పండి. ***' నాలుగేళ్లుగా వేచి వున్నాము, ఇక వేచి వుండలేము '*** అని చెప్పండి, అందులో తప్పేమీ లేదు, నేను కాదని అనడం లేదు. కాని ఇట్లా సభా కార్యక్రమాలకు అడ్డు తగలడం ద్వారా ఏమైనా సాధించుకోగలుగుతామని అనుకోవడం పొరపాటు. దయచేసి ఆలోచించండి. సభా కార్యక్రమాలు సజావుగా జరుపుకుందాము. మీ డిమాండ్‌ను మీరు ఎఫెక్టివ్‌గా వినిపించేందుకు గాను మీరు అవకాశం తీసుకుని మాట్లాడండి.

MR. SPEAKER: My appeal is also similar. You have to understand that you will be given opportunity.

(INTERRUPTIONS)

Let me complete.

ప్రపోజర్ అయిన తరువాత సెకండర్ వుంటారు. మెయిన్ అపోజిషన్ వారు అయిన తరువాత మీరే వున్నారు, మీరు మాట్లాడవచ్చు. The Legislative Affairs Minister has made an appeal and I have appealed the Members to go back to their seats.

Sri Gade Venkata Reddy garu has moved the motion. After the main opposition party, you (T.R.S.) will get the opportunity to speak. Kindly go back to your seats.

(INTERRUPTIONS)

It is already 10' o clock. I am sorry, the House cannot continue like this. This is not the right way. మొదటి రోజే ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు, ఇది చాలా బాధాకరం.

( పోడియం వద్ద తీవ్ర అంతరాయం )

Kindly go back to your seats.

I have no other option except to adjourn the House to meet again at 8.30 a.m., tomorrow the 14th February, 2008.

(Then the House was adjourned at 10.08 a.m., to meet again at 8.30 a.m., on Thursday, the 14th February, 2008)